వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 26 మార్చి 2023

# పట్టణ సుందరీకరణకు సన్నద్ధం

**ఏపీ ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ విజయ్‌కుమార్**



ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ విజయ్‌కుమార్‌కు వివరాలు వెల్లడిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి

**వేంపల్లె, మార్చి 25, ప్రభాతవార్త :**

వేంపల్లె పట్టణ సుందరీకరణకు ప్రభుత్వం సన్నద్ధం అవుతోందని ఏపీ ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం వేంపల్లె పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న సర్కిళ్లను పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల తరహా వేంపల్లె పట్టణంలోని సర్కిళ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి చొరవ చూపిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా వేంపల్లెలోని పలు ప్రాంతాల్లో ఉన్న సర్కిళ్లను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పులివెందుల ఆర్డీవో వెంకటేష్, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు మన్నూరు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన మన్నూరు హైస్కూల్ విద్యార్థులు

**రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త**

జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు రాజంపేట పట్టణం మన్నూరు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఇ.గీతిక, ఎ.విక్రమ్‌రావులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె.పరిమళ తెలిపారు. ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన అభినందనసభలో విద్యార్థులను వారు ఎంపికయ్యేందుకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు ధర్మరాజునాయక్‌లను హెచ్ఎం అభినందించారు. గీతిక 116 మార్కులతో ఒసి జనగరల్ కేటగిరిలోను, విక్రమ్‌రావు 96 మార్కులతో బిసి కేటగిరిలోను స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం యేడాదికి 12 వేలు చొప్పున 4 సంవత్సరాల పాటు స్కాలర్‌షిప్ అందజేస్తారని హెచ్ఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌జి మహిళలకు ఆర్థిక బాసటగా వైఎస్ఆర్ ఆసరా పథకం

**మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు - పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు కొండంత ఆర్థిక భరోసా**

**మూడవ విడతగా 30,635 మంది స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు రూ.257.84 కోట్లు విడుదల**









**కడప, మార్చి 25 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం ఎస్.హెచ్.జి. మహిళలకు ఆర్థిక ప్రగతికి బాసటగా నిలిచిందని ఎపిఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరు నుంచి మంత్రులు, సంబంధిత ముఖ్య కార్యదర్శులతో కలిసి 3వ విడత "వైఎస్ఆర్ ఆసరా" పథక లబ్ది మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి ఎపిఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డితోపాటు.. డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మెన్ గానుగపెంట రమణమ్మ, హజ్ హౌస్ చైర్మన్ గౌసులాజాం, హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీసీ ముగిసిన అనంతరం.. స్థానిక విసి హాలులో 3వ విడత "వైఎస్ఆర్ ఆసరా" పథకానికి సంబంధించి జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 30635 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు మంజూరైన రూ. 257.84 కోట్ల మెగా చెక్కును ఎపిఎస్ఆర్టీసీ చైర్మెన్ మల్లికార్జున రెడ్డి జిల్లా అధికారులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎపిఎస్ఆర్టీసీ చైర్మెన్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలు ముందుకు సాగుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే "వైఎస్ఆర్ ఆసరా" మొత్తాన్ని ఎలా ఖర్చు చేసుకోవాలన్న నిర్ణయాన్ని అక్కచెల్లెమ్మలకే వదిలేస్తున్నామని, బ్యాంకర్లు ఆ మొత్తాన్ని పాత అప్పులకు మినహాయించుకోకూడదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో పొదుపు సంఘాల మహిళల్లో నూతనోత్సాహం వెల్లివిరిసి ఆసరా ఆర్థిక సాయంతో వారి జీవనోపాదికి బాటలు వేసుకుంటూ కుటుంబ ఆర్థిక ప్రగతికి ఆసరాగా నిలుస్తున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మొత్తం 30635 స్వయం సహాయక సంఘాలకు గాను మొదటి విడతలో రూ.228.88 కోట్లు,రెండవ విడతలో 511.59 కోట్లు,ప్రస్తుత మూడవ విడతలో 257.84 కోట్లు మంజూరు కాగా మొత్తంగా రూ 998.31 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో వున్నా అక్కచెల్లెమ్మల సంక్షేమం కోసం నిరంతరాయంగా మూడవ విడత ఆర్థిక సాయాన్ని పంపిణీ చేయడం నిజంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. పొదుపు సంఘాల అక్క చెల్లమ్మలకు కొండంత ఆర్థిక భరోసానిస్తూ,మహిళా సాధికా రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళా సభ్యులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట

**జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారియా - జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి**





**రాయచోటి, మార్చి 25 ప్రభాతవార్త:**

వైయస్సార్ ఆసరా పథకం కింద 3వ విడత అన్నమయ్య జిల్లాలోని డిఆర్ డిఎ, మెప్మా పరిధిలోని 24,915 డ్వాక్రా సంఘాలకు రూ.223.56 కోట్లు జమ చేశామని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరు నుంచి "వైయస్సార్ ఆసరా" పథకం 3వ విడత రుణమాఫీ - స్వయం సహాయక సంఘాల సభ్యుల ఖాతాల్లో జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని లాంఛనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లో స్పందన హాల్లో మహిళా సంఘాలకు వైయస్సార్ ఆసరా పథకం 3వ విడత రుణమాఫీ - స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, డిఆర్డీఏ పిడి సత్యనారాయణ, ఎల్డిఎం వెంకటేశ్వర్ రెడ్డి, డిఆర్ డిఎ, మెప్మా సిబ్బంది, పొదుపు సంఘాల మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అందులో భాగంగా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ తదితరుల చేతుల మీదుగా డ్వాక్రా సంఘాల లబ్ధిదారులకు రూ.223.56 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం 3వ విడతకు సంబంధించి అన్నమయ్య జిల్లాలో డీఆర్డీఏ మరియు పట్టణ ప్రాంతాల్లోని మెప్మాలో జిల్లా మొత్తం 24,915 సంఘాలకు చెందిన 2,33,293 మంది మహిళలకు ఖాతాల్లో రూ.223.56 కోట్లు జమ చేశామన్నారు. ఇందులో వైఎస్ఆర్ ఆసరా పథకం 3వ విడతకు సంబంధించి డీఆర్డీఏ నుంచి 22,214 స్వయం సంఘాల్లోని 2,08,174 మంది సభ్యులకు రూ.198.515 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని మెప్మా పరిధిలో ఉన్న 2701 సంఘాల్లోని 25,119 మంది మహిళలకు రూ.24.49 కోట్లు జమ చేశామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వైయస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. మహిళాభివృద్ధి ద్వారానే కుటుంబాభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతో అమ్మ ఒడి పథకం, గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యాకానుక, పేదింటి ఆడపిల్లలకు అండగా ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చే మనబడి నాడు-నేడు, ఇళ్ళ పట్టాలు అక్కచెల్లెమ్మలకు ఇలా ఎన్నో కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, జగనన్న తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 3వ విడత పొదుపు సంఘాల మహిళల ఖాతాలలో జమ చేయడం పై మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. అమూల్ వంటి గొప్ప సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని పాల ఉత్పత్తులను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ విధంగా హామీలు నెరవేర్చి, మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టడం దేశ చరిత్రలోనే జగనన్న రికార్డ్ సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎల్డిఎం వెంకటేశ్వర్ రెడ్డి, డీపీఎం లక్ష్మీప్రసాద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మైతిలి, రాయచోటి ఇన్చార్జ్ ఎంపీడీఓ, డిఆర్డిఏ, మెప్మా సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# సమయపాలన, సమన్వయంతోనే సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన సాధ్యం

**రాష్ట్ర ప్లానింగ్ కార్యదర్శి జి.ఎన్.ఆర్.కే.ఆర్. విజయకుమార్**

**వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం**





**కడప, మార్చి 25 ప్రభాతవార్త :**

అర్హతలు వున్న ప్రతి ఒక్కరికీ.. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలనే దృఢ సంకల్పంతో.. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధి, సమయ పాలన, సమన్వయంతో పనిచేస్తేనే.. సుస్థిర అభివృద్ధిలో మిలీనియం లక్ష్యాన్ని చేరుకోగలమని రాష్ట్ర ప్లానింగ్ కార్యదర్శి జి.ఎస్.ఆర్.కే.ఆర్. విజయ కుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సభాభవన్‌లో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్ర స్థాయి అధికారులతో సస్టయినబుల్ డెవెలప్మెంట్ గోల్స్ (ఎస్.డి.జి.), స్పందన అర్జీల పరిష్కారాలపై జిల్లా స్థాయి ఓరియంటేషన్, సమీక్ష సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్లానింగ్ కార్యదర్శి జి. ఎస్. ఆర్.కే.ఆర్. విజయ కుమార్ హాజరు కాగా.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎస్పీ అన్బు రాజన్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా లతో పాటు.. అన్నమయ్య జిల్లా నుండి కలెక్టర్ గిరీషా పీఎస్, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఎఫ్ఓ వివేక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యదర్శి విజయ కుమార్ మాట్లాడుతూ సుస్థిర అభవృద్ధి లక్ష్యాలను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం 17 అంశాలను పలు సూచికలుగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. 2016-2030 మిలీనియం సమీకృత అభివృద్ధికి, అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రపంచ వ్యాప్తంగా 8 అంశాలు, 18 లక్ష్యాలు, 56 సూచికలతో ప్రణాళిక సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. సమిష్టి కృషి ద్వారా పరస్పరం చర్చించుకోవడమే.. ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం, వారిని పరిష్కరించడం వంటి చర్యలు దశాబ్దాల కాలంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమమే అయినా ఆ కార్యక్రమాన్ని మరింత ప్రాధాన్యతతో రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నర ఏళ్లలో అన్ని జిల్లాల్లోని మండలాల్లో, గ్రామ సచివాలయాల పరిధిలో అతి తక్కువ నిర్ణీత సమయంలో, నాణ్యతతో కూడిన పరిష్కారం, సంతృప్తి కరమైన ఫీడ్ బ్యాక్‌ను స్వీకరించడంలో ముందంజలో ఉన్నామన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు పేదరికం ప్రధాన అడ్డంకిగా మారిందని యునిసేఫ్ గుర్తించి, అందుకు అనుగుణంగా పలు ప్రతిపాదనలతో కూడిన సూచికలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. దుర్భర పేదరికం, ఆకలి పారద్రోలడం, ప్రాథమిక విద్య, లింగ సమానత్వం, పిల్లల్లో పౌష్టిక విలువలు, మాతా,శిశు మరణాలు, వ్యాధులు, పర్యావరణ కాలుష్యము, త్రాగునీరు, పరిశ్రమలు, కనీస అవసరాలు తీర్చడం, అవినీతికి తావులేకుండా చూడడం, సమన్యాయం, సమానత్వం, తదితర పలు అంశాలను అధ్యయనం చేసి వాటిని సమర్థవంతంగా రూపుమాపడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అమలుకు కృషి చేయాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఎస్.డి.జి. లక్ష్యాలను, స్పందన అర్జీల పరిష్కారం సాధిం చడానికి అవసరమైన సూచనలు చేసే విధానంలో ఈ సమీక్ష సమావేశానికి ఒక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. అన్ని పథకాలను సమగ్రంగా అమలు చేయడం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. జిల్లా పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజక వర్గాల మండల స్థాయిలో స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి వారం వచ్చే అర్జీలలో రెవెన్యూ శాఖకు, సివిల్ తగాదాలకు చెందినవే అధికంగా నమోదవుతున్నట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పి.ఎస్. మాట్లాడుతూ.. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు విభిన్న ఆలోచనలు ఉంటాయన్నారు. సమస్య ను గుర్తించి, పరిష్కారం కోసం దృష్టి పెడితే తప్పక మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఒకదానికి ఒకటి మిళితమై ఉంటాయని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ అడుగులు వేయాల్సి ఉంటుందన్నారు. స్పందన అర్జీల పరిష్కార విషయంలో కూడా సమస్య మూలం తెలుసుకుని పరిష్కారం చెయ్యడం ముఖ్యం అని పేర్కొన్నారు.

# నత్త నడకన రోడ్ల విస్తరణ పనులు - ప్రయాణం అంటే నరకయాతన





**రాయచోటి, మార్చి 25 ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలోని రాయచోటి- సుండుపల్లె, రాయచోటి-వేంపల్లి రోడ్ల విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండడంతో ఈ రహదారులలో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. రాయచోటి నుంచి సుండుపల్లె రహదారి విస్తరణ పనులు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ సంవత్సరము కిందట పనులు ప్రారంభించారు. అయితే ఇప్పటికీ అరకొర పనులు మాత్రమే సాగుతున్నాయి. రాయచోటి నుంచి సుండుపల్లెకు 28 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రహదారిలో కొంత అటవీ ప్రాంతం ఉండడం అటవీశాఖ అనుమతులు లేక రహదారి పనులు అక్కడ ఆగిపోయాయి 38 కోట్ల రూపాయలతో మొదలైన విస్తరణ పనులు చేపట్టారు. అయితే సుమారు నాలుగు కిలోమీటర్ల మేర విస్తరణ చేసే భూమి అటవీ శాఖ పరిధిలోకి వస్తుంది అయితే అటవే శాఖ పర్మిషన్ రావడానికి ఆలస్యం కావడం కూడా రోడ్ల విస్తరణ పనులకు కొంతకాలం జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. ఈ రోడ్లో అనునిత్యం పెద్ద సంఖ్యలో ఆటోలు జీపులు ద్విచక్ర వాహనాలు బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రస్తుతం అక్కడక్కడ అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులతో అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి అలాగే రాయచోటి వేంపల్లి రహదారి విస్తరణ పనులు చాలా మందకొడిగా సాగుతున్నాయి. ఈ రోడ్డు కాంట్రాక్టర్ పనులు చేస్తూ మధ్యలోనే చనిపోవడం పనులు చాలా కాలం ఆగి పోయాయి. ఇటీవల మళ్లీ విస్తరణ పనులు చేపట్టారు రాయచోటి వేంపల్లి కి వెళ్లే ప్రయాణికులు దాదాపు ఒకటిన్నర సంవత్సర నుంచి నరకయాతన అనుభవిస్తున్నారు. ఎక్కడ చూసినా రోడ్డుపై భారీగా గోతులు ఏర్పడ్డాయి. అలాగే కల్వర్ట దగ్గర కంకర గోతులు ఉండడం ప్రమాదాలు జరుగుతున్నా యి. ఇకనైనా ఈ రోడ్ల పనులను త్వరగా పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనుల పురోగతి పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న ప్లానింగ్ సెక్రెటరీ విజయ్‌కుమార్

**పులివెందుల రూరల్, మార్చి 25, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్లానింగ్ సెక్రెటరీ విజయ్‌కుమార్ శనివారం పులివెందులలో పర్యటించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, తదితరులతో కలిసి పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. నగరవనం, గరండాల్ వంక, పలు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పులివెందుల పట్టణ అభివృద్ధి, సుందరీకరణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టారని అందుకు అనుగుణంగా అధికారులు శ్రమించాలని అన్నారు.

# అధ్వానంగా మంగంపేట బెరైటీస్ స్టాక్‌మార్కెట్ రోడ్డు

**- ప్రపంచ పటంలో మంగంపేట పేరు గొప్ప.. ఊరు దిబ్బ!**



**ఓబులవారిపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:**

మంగంపేట పేరు వినగానే ప్రపంచ మార్కెట్‌ను శాశిస్తున్న బెరైటీస్ ఖనిజం గుర్తుకొస్తుంది. అయితే పేరు గొప్ప.. ఊరు దిబ్బ అనే చందానికి నిలువెత్తు నిదర్శనం మంగంపేట ఏపీఎండీసీ కార్యాలయం ఎదుట ఉన్న బెరైటీస్ స్టాక్‌మార్కెట్‌కు వెళ్లే రోడ్డు అచ్చం దిబ్బలాగే ఉంటుంది. కోట్లాది రూపాయలు ప్రతి ఏడాది ఏపీఎండీసీ సంస్థకు లాభాలు వస్తున్నా ఇక్కడ అభివృద్ధి మాత్రం ఇబ్బడి ముబ్బడిగానే ఉంటుంది. కార్మికులు నిత్యం ఇదే రోడ్డుపై మంగంపేట పునరావాస గ్రామాలకు వెళ్లాలి. అదీ కాక అర కిలోమీటరు రోడ్డులో మంగంపేట గ్రామం ఉండడంతో వాహనదారులు అంతో, ఇంతో ఇబ్బందులు పడుతూ వెళ్తున్నా పాదాచారులు ఈ రోడ్డున వెళ్లాలంటే నరకం చూస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మతు చేయించి కార్మికులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు, ఉద్యోగులు కోరుతున్నారు.

# సమన్వయంతో పనిచేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

**తాగునీరు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**రూ.57,434.47 కోట్ల అంచనాతో వార్షిక బడ్జెట్‌ను ఆమోదించిన పాలకవర్గ సభ్యులు**

**నగర మేయర్ సురేష్ బాబు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,**







**కడప, కార్పొరేషన్, మార్చి 25 ప్రభాతవార్త :**

కడప నగరాన్ని అతిసుదరంగా తీర్చిదిద్దెందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె.సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ సురేష్ బాబు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్, 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.57434.47 కోట్లతో రూపొందించిన బడ్జెట్ అంచనాలను కడప నగరపాలకవర్గం ఆమోదించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ కడప నగరాభివృద్ధి, సుందరీకరణ, స్వచ్ఛతకు అత్యంత ప్రాధ్యాన్యతనిచ్చి కడప నగరాన్ని ఆరోగ్యకరైన సుందర నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజలతో సఖ్యతగా మెలగాలని సూచించారు. 30వ డివిజన్ లో అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ చెల్లించలేదని టాస్క్ ఫోర్స్ సిబ్బంది బోర్డును చించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. బకాయిలు ఉన్నవారిపై ఒత్తిడి చేయకూదని నాలుగువేలు, ఐదువేలు బకాయి ఉన్నవారి వద్దకు దాడికి పోయినట్లుగా పోవడం సరి కాదని హితవు పలికారు. అంతిమంగా దాని ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని హెచ్చరించారు. చెత్త స్వీకరించినందుకు వసూలు చేసేది చెత్త పన్ను కాదన్నారు. గతంలో కూడా దాన్ని వసూలు చేశారని, వీటిని యూజర్ చార్జీలంటారన్నారు. దీనిపై కార్పొరేటర్లు అవగాహన తెచ్చుకోవాలని సూచించారు. ఏది మురికివాడ, ఏది కాదు అనే దానిపై ప్రత్యేక సమావేశం నిర్వహించి తేల్చాలన్నారు. నగర మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ నగరంలో త్రాగునీరు, పరిశుభ్రత తోపాటు సుందరీకరణకు కూడా అధిక ప్రాధాన్యత నిచ్చి పనులు చేపడతామన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ పై పలు డివిజన్ల కార్పొరేటర్లు ఎదురయిన సమస్యలను సభా దృష్టికి తీసుకొనిరాగా నగర మేయర్ స్పందిస్తూ అందుకు నిర్దిష్ట ప్రణాళికతో చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చెత్త సేకరణను చేస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర నిధులను సద్వినియోగం చేసుకొని కడపను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నేడు ఆమోదించుకోవడం జరిగిందన్నారు. నవంబర్, డిసెంబర్లో బడ్జెట్ సమావేశం పెట్టుకొని మార్చిలోపు ప్రభుత్వానికి పంపాల్సి ఉన్నా, ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండటం వల్ల ఆలస్యమైందన్నారు. కార్పొరేషన్ ఆదాయ, వ్యయాలను భేరీజు వేసుకొని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నీటిపన్ను, ఆస్థి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు, యూజర్ చార్జీలను వసూలు చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలిపారు. త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కడప విస్తీర్ణం ఎక్కువ ఉందని, సిబ్బంది మాత్రం తక్కువగా ఉన్నారన్నారు. 250 మంది కార్మికులను అదనంగా తీసుకున్నామని చెప్పారు. నగరాభివృద్ధికి మరిన్ని నిధులు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని, ఆ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ బడ్జెట్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు మాట్లాడారు.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు నిత్యానందరెడ్డి, ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు , మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

**- మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి**



**గాలివీడు, మార్చి 25ప్రభాతవార్త:**

వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నా తమూకుంట గ్రామానికి చేసింది ఏమి లేదని రమేష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలం తూముకుంట గ్రామంలోని బలిజపల్లె, కొత్తపల్లె, ఆవులవాండ్ల పల్లె, దిగువమూల, మరికుంటపల్లి, ప్రకాష్ నగర్ కాలనీల్లో ఇదేమి ఖర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడతూ తూముకుంట గ్రామంలో ఎక్కడ చూసిన త్రాగునీటి సమస్యలు ఉన్నాయని, సోలార్‌లో భూములు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు, కుటుంబానికి లక్షల రూపాయలు ఇస్తామని హామీలిచ్చి సాకులపేరుతో నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నా నష్టపరిహారం చెల్లించలేదు. ఆ ప్రస్థావనే తీసుకురాలేదు. సోలార్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు పదివేల రూపాయలు జీతాలు ఇవ్వడం దారుణమ్నరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ లక్షుమయ్య, సర్పంచ్‌లు రవికుమార్, పార్థసారధి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ లక్షుమయ్య, మాజీ సర్పంచ్‌లు మహ్మద్ రియాజ్, చిన్నపురెడ్డి, భద్రప్ప నాయుడు, మాజీ ఎంపిటిసిలు నాగసే వారెడ్డి, రెడ్డిప్రసాద్, శివప్పనాయుడు, తెలుగుదేశం యువత అధ్యక్షులు చిన్నావుల వెంకట్రామిరెడ్డి, రామాంజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ బహిరంగ సభ

**కొండను తవ్వి ఎలుకను పట్టారు - రూ.9,1894,408లకు రూ.30,904 రికవరీ**



ఉపాధిహామీ బహిరంగ సమావేశం నిర్వహిస్తున్న దశ్యం

**పీలేరు,మార్చి 25 ప్రభాతవార్త:**

స్థానిక ఉపాధి, పంచాయతీరాజ్ పనుల సామాజిక తనిఖీ బహిరంగ సభ శనివారం నిర్వహించారు. ఈ సమావేశం సిబ బ్బందితోనే జరిపించారు. రూ.కోట్లు ఖర్చుచేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు సభను నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 15 పంచాయతీల పరిధిలో ఏప్రిల్ 2021 నుంచి మార్చి 2023 వరకు 1612 పనులు జరుగగా రూ.9,18,94,408 ఖర్చుచేశారు. వీటిలో పని ముట్లకు గాను రూ.3,31,34,125 కూలీలు, పంచాయతీ రాజ్ పనులకుగాను రూ.5,87,60,282 చెల్లి ంచారు. ఈ వ్యవహారానికి ఏడుగురు సిబ్బంది 15 రోజులు పాటు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహి ంచి సామాజిక బహిరంగ సభలో నివేదికను జిల్లా స్థాయి అధికారులకు వినిపించారు. అధికారులు వీరి నివేదిక ఆధారంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ ందిపై రూ.7వేలు జరిమానా రూ.30వేలు అవకతవకలు జరిగాయని రికవరీ పెట్టి మమ అనిపించారు. ఈ సభకు లబ్దిదారులు, రైతులు హాజరు కాకపోవడం అవినీతి లేదని అధికారులు ప్రకటించడం గమనార్హం. ఎంపీపీ కంభం సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రాజెక్టు అధికారి రవికుమార్, ఏపీఓ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి రూ.5కోట్లు మంజూరు

రామసముద్రం, మార్చి 25 ప్రభాతవార్త :

రామసముద్రం మండల అభివృద్ధికి సుమారు రూ.5కోట్లు మంజూరు అయినట్లు డిఈ శివప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల చొరవతో మండల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల జడ్పి టిసి సిహెచ్.రామచంద్రారెడ్డి, ఎంపిపి కుసుమకుమారి, వైస్ ఎంపిపి రమణా రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, మదనపల్లె మార్కెట్ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, బిసిసెల్ అధ్యక్షులు తిమ్మయ్య, రాధాక్రిష్ణారెడ్డి, దొడ్డిపల్లె ఆనంద్, సర్పంచ్ రవి తిప్పరాజు, సుబ్బిరెడ్డి, క్రిష్ణప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ ఆశయ సాధన కోసం అంకితభావంతో కృషి

### రాజంపేట ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ

రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయ సాధన కోసం అంకితభావంతో పని చేస్తామని రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం ఆయన అమెరికా నుండి రాజంపేటకు చేరుకుని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో చర్చించారు. అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. 2014 ఎన్నికల్లో ఏ పదవిని ఆశించకుండా పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం పాటు పడ్డారన్నారు. అభివృద్ధిని గాలికి వదలి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. పదవులపై వ్యామోహం లేని నేత పవన్‌కళ్యాణ్ అని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కత్తి సుబ్బరాయుడు, భాస్కర పంతులు, నరసింహులు, శంకరయ్య, ప్రశాంత్, శిరీషా, రాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే మా ధైర్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు మార్చి 25, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదరికమే ప్రామాణికంగా మహిళ సాధికారిక దిశగా వారికి అండగా వైసిపి ప్రభుత్వం నిలిచిందని మహిళల వల్లే వైసీపీ తిరిగి అధికారం చేపడుతుందని మహిళలే మా ధైర్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన 22వ వార్డు నుండి 33వ వార్డులకు సంబంధించిన డ్వాక్రా మహిళల కు వైయస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ మూడవ విడత పంపిణీ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ వైయస్సార్ చేయూత కింద మహిళలకు పదివేల రూపాయలు రుణం మంజూరు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారిత దిశగా మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి గెలిపించుకునే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మాట్లాడుతూ మహిళలకు మంచి చేసే ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకునే బాధ్యత మనపై ఉందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారం చేపడితేనే మహిళలకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు అనంతరం మూడవ విడత కు సంబంధించి 32 కోట్ల 55 లక్షల రూపాయల చెక్కును డ్వాక్రా గ్రూపు లకు అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి, మెప్మా అధికారి రమణారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, షేక్ కమాల్ భాష, వార్డు వైసిపి ఇన్చార్జిలు పాలగిరి ఖాజా, ఎర్రబల్లె హిదాయత్ పాల్గొన్నారు.

## 19వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు మార్చి 25, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు దస్తగిరిపేటలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ నిత్యావసర అధిక ధరలు డీజిల్ పెట్రోల్ తదితర వాటి ధరలపై ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారు వైసిపి అధికారం చేపట్టి నాలుగేళ్ల పాలనలో కక్ష సాధింపు చర్యలు తప్ప అభివృద్ధి అటకెక్కిందన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రానికి సంక్షోభంలోకి నెడుతున్న వైనం చూస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధా కర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు వార్డు ఇన్చార్జ్ ఫిట్టర్ రఫీ రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి అలీబేగ్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ తెలుగు యువత యమ్మ నూరు ఆంజనేయులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు మార్చి 25, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో కొన్ని నెలలుగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం కొనసాగుతోంది అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలో నిర్వహిం చిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చౌడం రవి, చల్లా రవిశంకర్ యాదవ్, శ్రీనివాసులు, శ్రీనివాసులు యాదవ్, నాగప్రసాద్, రాఘవేంద్ర యాదవ్, రమణ, శివప్రసాద్, శంకర్, వెంకటసుబ్బయ్య, హరీష్, మధుసూదన్ రెడ్డి, ఆరేటిపల్లె హేమంత్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## 3వ తేదీన జ్యోతి ఉత్సవాలు

వాల్మీకిపురం, మార్చి25 ప్రభాతవార్తః



మండలంలోని శివరామపురం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవ తిరుణాళ్ల ఏప్రిల్ 3, 4 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివద్ధి కమిటీ శనివారం తెలిపింది. 3వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు జ్యోతులు తయారు చేయడం రాత్రి 7గంటల నుంచి సింహ వాహనంపై శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఊరేగింపు పలు సాంస్కతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటాయన్నారు. నాలుగవ తేదీ ఉదయం జ్యోతులు ప్రదర్శన, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భక్తులంతా పాల్గొని జ్యోతుల ఉత్సవ తిరుణాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రవీణ్ పాత్ర శూన్యం

పొద్దుటూరు, మార్చి 25 ప్రభాతవార్త



మార్చి 13న జరిగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో టిడిపి బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయంలో ఎక్కడ ప్రచారం నిర్వహించని టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాత్ర శూన్యమని, కానీ తానే వ్యూహకర్తగా వ్యవహరించి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకున్నట్లు గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్ పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏనా డు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రవీణ్ ప్రొద్దుటూరులో టిడిపి జెం డా ఎగరవేశా మని పత్రికా ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ప్రవీణ్ శక్తి సామర్థ్యాలు ఏమిటో ప్రొద్దుటూరు ప్రజలకు టిడిపి కార్య కర్తలకు తెలుసని ఆయన ఎద్దేవా చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దు టూరు టిడిపి అభ్యర్థిగా టికెట్ తెచ్చుకొని పోరాటానికి సిద్ధం కావాలని సవాల్ విశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రొద్దుటూరు మార్చి 25, ప్రభాతవార్త



యునైటెడ్ ప్రవాస యాదవ్ కమ్యూనిటీ కువైట్ వారి సహకారంతో వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండారు సురేంద్ర యాదవ్ కుమారుడు బండారు దుర్గా సాయిప్రసాద్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కడప యూత్ హాస్టల్, ప్రొద్దుటూరు మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పుట్టినరోజుల వేడుకలు ఆర్భాటాలకు పోకుండా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు

## మున్సిపాలిటీ పరిధిలో చలివేంద్రం ప్రారంభం

మైదుకూరు మార్చి 25, ప్రభాతవార్త



మైదుకూరు పురపాలక సంఘం పరిధిలో మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర చేతుల మీదుగా 5 చలివేంద్రాలు ప్రారంబించారు. అవి జోసఫ్ పేట,అంకాలమ్మ గుడి, కోర్టు ఆవరణము, మున్సిపల్ ఆఫీసు, కడప రోడ్డులోని జిప్ స్టాండ్ వద్ద ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వేసవిలో వెండతీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రయాణికులు మరియు అనేక పనులమీద మైదుకూరు టౌన్ కు చుట్టు ప్రక్క గ్రామాల నుండి వచ్చు ప్రజలకు త్రాగునీటితో ఇబ్బంది పడకూడదని వారి దప్పికను తీర్చుట కొరకు చలివెంద్రాలు ఏర్పాటు చేయడమైనదని అన్నారు. కార్యక్రమంలో మైదుకూరు మునిసిపల్ కమీషనర్ డి.రాముడు మునిసిపల్ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా తెలియజేయండి : కమిషనర్

మైదుకూరు మార్చి 25, ప్రభాతవార్త

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ సచివాలయం ఐనటు వంటి కృష్ణాపురం లోని కొన్ని ఇండ్లను క్లస్టర్ నెంబర్లు సి -1 లొని 29/473 నుండి 549, సి-3 లోని 29/574 - 582, 516, 635. సి-5 లోని 29/549, 601, 573, సి -6 లోని 29/558, 450, 600, 480. సి -17 లోని 29/636 మరియు 29/663 గల ఇంటి నంబర్లను వార్డు కౌన్సిలర్ ఇచ్చిన అర్జీ మేరకు 2వ సచివాలయంలొ కలపడం కొరకు జిల్లా కలెక్టర్‌కు పంపడం జరిగిందని కలెక్టర్ ఉత్తరువుల మేరకు 2వ సచివాలయంలొ కలపడం జరిగిందని మైదుకూరు మునిసిపల్ కమీషనర్ డి.రాముడు పత్రిక మూలకంగా తెలియ చేసారు. కావున పై ఇంటి నెంబర్లు కలవారు అభ్యంతరాలు ఏమైనా ఉన్నచో రాతపూర్వకంగా 2వ సచివాలయంలో గాని లేదా మున్సిపల్ కమిషనర్ కు గాని తెలియ చేయవలసినదిగా కోరారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు

పెండ్లిమర్రి, మార్చి 25, ప్రభాతవార్త:



సబ్ జూనియర్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నందిమండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.సాయికిరణ్, ఎస్.ఆదిశేషారెడ్డిలు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఈనెల 27వ తేదీ నుంచి 31 వరకు అస్సాం రాష్ట్రం లోని గౌహతిలో జరుగనున్నట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మణ్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ఎంపికకు విశేష కృషి చేసిన పీడీ రాజ శేఖర్‌ను ప్రధానోపాధ్యా యురాలు కళావతి అభినందించారు. క్రీడాకారులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించి మంచిగా ఆడాలని ప్రోత్సహించారు.

## జడ్‌పి హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు

రామసముద్రం, మార్చి 25 ప్రభాతవార్త :



మండలంలోని పెద్ద కురపల్లె పంచాయితీ మట్టావారిపల్లె జడ్పి హైస్కూల్ లో శనివారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమా వేశం నిర్వహిం చారు. ఈ సమావేశం ప్రధానోపాద్యాయులు నందకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుకు మొదటి మెట్టు పదవతరగతి అని గుర్తు చేవారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం హేమలత, స్కూల్ ఛైర్మెన్ రమ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటుసారా స్వాధీనం- వ్యక్తి అరెస్టు

కేవి.పల్లె, మార్చి 25 ప్రభాతవార్తః



మండలంలోని జిల్లేళ్ల మంద తాండా పంచాయతీలోని కరణంవారిపల్లె గ్రామం వద్ద దాడులు చేయగా రాముునాయక్ వద్ద బిందె సుమారు 9లీటర్లు సారా కలిగి ఉండగా అరెస్టు చేసి కేసు నమోదుచేసి కోర్టులోహాజరుపరిచినట్లు పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్ తెలిపారు. ఈదాడిలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద, లోకేష్, సురేష్ సుధాకర్ పాల్గొన్నారు.

## దొంగలతో పోల్చడం దురదృష్టకరం

కడప కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త:



కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అనవసరమైన మాటలతో దేశ ప్రధాని నరేంద్ర మోదీని కించపరిచే విధంగా ఇంటి పేరు మీద ఉండే ప్రతి ఒక్కరూ దొంగలని పోల్చడం దురదృష్టకరమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, సతీష్ అన్నారు. శనివారం కడపలో ఆ పార్టీ కార్యాలయంలో ఎదురుగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ పేరు పెట్టుకున్న వారందరూ దొంగలని, మోదీ పేరుతో ఉన్న లలిత మోదీ, నీరవ్ మోదీ, నరేంద్ర మోదీ దేశంలో మోదీ పేరు పెట్టుకున్న వారందరూ దొంగలుగా పోల్చి రాహుల్ గాంధీ 2019 లోక్ సభ ఎన్నికల సభలో మాట్లాడడంపై 2019లో సూరత్ కోర్టులో కేసు నమోదు అయిందని గుర్తు చేశారు. ఇతరులను కించ పరిచే విధంగా వ్యాఖ్యానించడం కాంగ్రెస్ నాయకులకు పరిపాటైందన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు మునగా సతీష్, లక్ష్మణరావు, కళ్యాణ్‌రావు, రంగా, అనంత కేశవ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ప్రభుకుమార్, ఎస్సీ మోర్చా నాయ కులు వెంకటేశ్వర్లు, హరి నారాయణ, మండలాధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, బీజేవైఎం నాయకులు హరీష్, బరత్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పనుగంటి చైతన్యకు సన్మానం

కడప కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త:



వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పనుగంటి చైతన్యను జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త, విద్యార్థి నాయకులు ఘనంగా సన్మానిం చారు. విజయవాడ నందు పార్చున్ గ్రాండ్ నందు కడప జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు శివ, కార్తీక్, సాహుల్, మహీధర్ పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్లు పంపిణీ

కడప లీగల్, మార్చి 25, ప్రభాతవార్త:



కడప కోర్టు కాంప్లెక్స్‌లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రాసెస్ పర్సన్లకు జీపీఎస్ ఎనేబుల్డ్ మొబైల్ ఫోన్లను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జీ సి.ఎన్. మూర్తి చేతుల మీదుగా శనివారం అందజేయడం జరిగింది. ఎక్కువ పారదర్శకత, సమన్స్ జారీ డెలివరీ ప్రక్రియలను వేగవంతం చేయం కోసం ఏపీ హై కోర్టు ఆదేశాల ప్రకారం కోర్టు సర్వీస్ మాడ్యూల్‌తో అను సంధానించబడిన ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రాసెస్ సర్వర్లకు ఇవ్వడం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రాసెస్ సర్వర్లకు అందించబడిన టీఎన్ టీఈపీ మొబైల్ యాప్‌లో కోర్టు దావా నోటీసులు సమన్‌ల జారీ ప్రక్రియ పార దర్శకత ట్రాకింగ్‌లను ఎనేబుల్ చేస్తుంది. ఫీల్డ్ అసిస్టెంట్లు జీపీఎస్ లొకే షన్, రిసీవర్ ఫొటో, రిసీవర్ సంతకం, దావా నోటీసులు డెలివరీ చూపక పోవడానికి గల కారణాలను అక్కడికక్కడే రికార్డు చేయవచ్చు. క్యాన్సర్ చేయబడిన డేటా తక్షణమే కేంద్ర ఎన్ఎస్‌టీఈపీ అప్లికేషన్ కు తెలియజేయబడుతుంది. ఎన్ఎస్ టీఈపీ సేవర్ నుంచి వెబ్ అప్లికేషన్ డేటా సంబంధిత కోర్టు సేవర్ కంప్యూటర్‌కు పంపబడుతుంది. తద్వారా సమన్స్ సర్వీస్ స్టేటస్‌ను ట్రాక్ చేయడానికి సంబం ధిత కోర్టులకు వీలు కుదురుతుంది.

## విద్యాకానుకలో పీలేరు విద్యార్థులు భేష్

పీలేరు,మార్చి 25ప్రభాతవార్తః



జగనన్న విద్యా కానుకను సద్వినియోగం చేసుకోవడంలో పీలేరు ప్రాంత విద్యార్తులు రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉన్నారని సమగ్ర శిక్షా రాష్ట్ర అదనపు పథక సంచాలకులు కేవి.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక జడ్పీహెచ్ఎస్ మెయిన్ మరియు అయ్యప్పరెడ్డి కాలనీలోని బాలికోన్నత పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీచేశారు. ఏతరగతి గదిని వదలకుండా ప్రతి తరగతిలోకి వెళ్లి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేయడంతో పాటు పిల్లల కనీస బాషా సామర్థ్యాలను పరీక్షించారు. పలు తరగతి గదుల్లో పలు సబ్జెక్టులను ఆయన స్వయంగా బోధించారు. ఈసందర్భంగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి పర్యటనలో చాలా మంది షూ ధరించి రాలేదని పేర్కొనడంతో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక సద్వినియోగంలో రాష్ట్రంలోనే ముందంజలోనే ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, హెచ్ఎంలు ప్యారూఖాన్, జయమ్మలను అభినందించారు. ఉప విద్యాశాఖాధి కారి ఆనందరెడ్డి, రాష్ట్ర ఉర్దూ ఏఏఎంఓ అబ్దుల్ ఘనీ, కరుణాకర్, చంద్రశేఖర్, సమీవుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

మైదుకూరు మార్చి 25, ప్రభాతవార్త



మైదుకూరు కడప రోడ్డులోని పోలీస్ స్టేషన్ బయట మినరల్ వాటర్ చలివేంద్రంను మైదుకూరు అర్బన్ ఎస్.ఐ ఘన మద్దిలేటి చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా అందరికి మజ్జిగ పంపిణి చేయడం జరి గింది. మద్దిలేటి మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని సామాన్య ప్రజలకు, పాదచారులకు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగ పడు తుందన్నారు. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆదరణ సేవా సంస్థ సభ్యు లకు, చలివేంద్రం దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ సంద ర్భంగా డాక్టర్ కమాల్ ద్దిన్ మాట్లాడుతూ బాటసారుల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంద న్నారు, ఇతరుల దాహార్తి తీర్చడం కోసం ఎంతో మంది దాతలు ముందుకు వచ్చేవారని, అలాం టి చలి వేంద్రల వల్ల వచ్చే పుణ్యం అన్ని పుణ్యాలకన్న ఉత్తమమైనదని కొని యాడారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, డాక్టర్ పి.సి. కమాలుద్దీన్, నియాజ్, నెమ లయ్య, మస్తాన్, టోనీ, వంశీ, అబ్దుల్, శివశంకర్, ప్రమోద్, యాసిన్, ఉపేంద్ర, సంతోష్ కుమార్, నవీద్, ఫిరోజ్, హమీద్, జాహీద్, జనార్దన్ పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ

చిన్నమండెం, మార్చి 25ప్రభాతవార్త:




మానవ సేవే మాధవ సేవ అని శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జరిగిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ నరసింహులు తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 7 రోజుల ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ పథకం ద్వారా చిన్నర్సుపల్లెలో విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పిచ్చి మొక్కలను చెత్తను తొలగించారు. విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందిం చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో నాగనవీన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పునాది

### – అర్బన్ సీఐ జోక్యంతో గ్రామ సమస్య పరిష్కారం

రాయచోటి రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:



రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామం మద్దేవాండ్లపల్లెలో గ్రామస్థులు అధికారులు చెప్పినా వినకుండా రోడ్డులో అక్రమంగా పునాదులు వేస్తున్నారనే కారణంగా ఆ గ్రామస్థులు ఆగ్రహించి గ్రామానికి ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా కంపలు, రాళ్లు, మొద్దులు వేసి వాహనాలు తిరగకుండా చేసిన సంఘటన శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే మాధవరం గ్రామం మద్దేవాండ్ల పల్లికి చెందిన రామయ్య, లక్ష్మయ్య అనే ఇరువురు అన్నదమ్ములు. జగనన్న లే అవుట్ కింద ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో పునాదులు ప్రారంభించారు. అయితే గ్రామస్థులంతా కలిసి ఆ స్థలం రోడ్డు మార్గమని పూర్వం నుంచి అక్కడ రోడ్డు ఉందని అక్కడ పునాదులు వేయకూడదంటూ రెవెన్యూ అధికారులకు, గ్రామ సచివాలయంలో కూడా ఫిర్యాదు చేశారు. అయినా నిర్మాణాలను ఆపక పోవడంతో ఆగ్రహించిన గ్రామస్థులు శనివారం గ్రామానికి అడ్డంగా రాళ్లు వేసి బ్లాక్ చేశారు. అధికారులు వీఆర్ఓ చంద్రశేఖర్‌తో కలిసి పరిశీలించారు. పునాదులు వేస్తున్న వారు జగనన్న లే అవుట్ కింద ఇచ్చిన ఇంటి పట్టాలను చూపించడంతో వాటిని పరిశీలించిన అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టా ఇచ్చినట్లు గుర్తించారు. పునాదులు వేస్తున్న ప్రాంతానికి ముందు భాగంలో భాగంలో రోడ్డు కూడా అధికారులు ఏర్పాటు చేసినట్లు గుర్తించి ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ రోడ్డు వెంబడి వెళ్లవచ్చునని సూచించారు.

## డిల్లీలో జరగబోవు బీసీల ధర్నాను జయప్రదం చేయండి

### బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ రాజు

బద్వేలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :



ఏప్రిల్ 3వ తారీఖున ఢిల్లీలో జరగనున్న బీసీల ధర్నాను జయప్రదం చేయాలని బద్వేలు పట్టణంలోని నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పి.అనిల్ కుమార్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి.గురుమూర్తి, నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు కుల వృత్తుల ద్వారా సామాజిక సేవ చేస్తున్న దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండినా నేటికీ బీసీలు అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు. 50 సంవత్సరాలు ఆర్.కృష్ణయ్య ఉద్యమ ఫలితంగా బీసీలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో కొంత మేర అభివృద్ధి చెందినా నేటి వరకూ పాలించిన కేంద్ర ప్రభుత్వాలు నియ మించిన బీసి కమీషన్ రిపోర్టులను అమలుపరచకపోవడం బీసీల దురదృష్టకరం కాబట్టి ఏప్రిల్ 3న డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నాలో బీసీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రమణ, నియోజకవర్గ కార్యదర్శి, ఉపాధ్యక్షులు రమణ, జయరాములు, పట్టణ అధ్యక్షులు బాల నరసింహులు, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మహబూబ్ సాహెబ్, యాదవ సంఘం నాయకులు రాజశేఖర్, చంద్రశేఖర్, రజక సంఘం నాయకులు పుల్లయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఉత్పత్తులకు అధిక డిమాండు

వాల్మీకిపురం, మార్చి 25 ప్రభాతవార్తః



సాధారణ వ్యవసాయ దిగుబడులకంటే మార్కెట్‌లో ప్రకతి ఉత్పత్తులకే అధిక డిమాండు ఉంటుందని వ్యవ సాయాధికారిణి హేమలత అన్నారు. శనివారం మండలంలోని సాకిరేవుపల్లెకు చెందిన మహిళ రైతులు అమ్ములు, నవిత చేపట్టిన ప్రకృతి సాగు వ్యవసాయాన్ని ప్రకతి వ్యవ సాయాధి కారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవ సాయం లో మిత్ర శత్రువుల పురుగుల వలన లాభాలు, నష్టాలును రైతులకు తెలియ జేశారు. కార్యక్రమంలో ప్రకతి సిబ్బంది వినోద్, పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో మేజర్ పంచాయతీ అభివృద్ధి

వాల్మీకిపురం,మార్చి 25 ప్రభాతవార్తః



మేజర్ పంచాయతీ అభివద్ధికి అందరం కలిసి పనిచేద్దామని మదనపల్లె డీఎల్‌పీఓ జయకుమారి అన్నారు. శనివారం స్థానిక పంచా యతీ కార్యాలయంలో పంచాయతీ అభివద్ధిపై అధికారుల సమావేశం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో అభివద్ధి చెందుతున్న ప్రాంతాలలో తాగు నీటి సౌకర్యం మెరుగుపరిచే క్రమంలో పంచాయతీ ఆధ్వర్యంలో బోరుబావులు తవ్వి ంచడం, రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టే ందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. తదుపరి పంచాయతీ కార్యాలయ ఆవ రణలో నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ.19,31,000లు ఆదాయం వచ్చి నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ శకుంతల, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి కేశవరెడ్డి, ఈవో ఉదయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ 84వ ఆవిర్భావ దినోత్సవం

పీలేరు, మార్చి 25 ప్రభాతవార్తః



మండలంలోని ఫత్తేడ పంచాయతీ పాలెం కొండ వద్ద సీఐటీఏ-3, సీఆర్ పీఎఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కమాండెంట్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో సీఆర్ పీఎఫ్ 84వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా క్రైమ్ బాటోర్ చీఫ్ గెస్టు సిటీసీసీఆర్‌పీఎఫ్ అజయ్ భారతన్ హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశ రాజధాని ఢిల్లీలో కేంద్రహోమ్‌శాఖామంత్రి అమిత్‌షా, సీఆర్‌పీఎఫ్ డీజీ డాక్టర్ సజయలాల్, తాసిన్ ఐపీఎస్ సీఆర్‌పీఎఫ్ 84వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ప్రతిభ కలిగిన సీనియర్ అధికారులకు మెడల్స్, మెమోంటోలను అందజేయడం జరిగిందన్నారు. కలికిరి సీఆర్‌పీఎఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కమాండెంట్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హోంశాఖ వారి ద్వారా కలికిరి సీఆర్‌పీఎఫ్ స్కూల్‌లో నూతనంగా గాడ్స్‌కు కోటర్సును 10 పడగల వైద్యశాల నిర్మాణాలను పూర్తి చేశారన్నారు. అనంతరం ఐజీ, డాక్టర్ సుజయలాల్ తాసిల్ చే నూతనంగా నిర్మించబడిన డాడ్స్‌కోటర్సును 10 పడగల ఆసుపత్రి ప్రారంభోత్సవం చేయించారు. కార్య క్రమంలో జేఎన్‌టీయూఏ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైద్యాధికారిణి హిమ బిందు, సర్పంచి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సీపీ డబ్ల్యూ డి అధికారి శ్రీనివాసులురెడ్డి, మహిళా సభ్యులు అధికారులు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పేరు మార్చుకోబడినది**

దూదేకుల ఖలీల్ (old name) s/o. దూదేకుల మౌలాలి, దూదేకుల ఖలీల్ (new name) s/o, దూదేకుల మౌలాలి, H.no. 15/145 లింగారెడ్డి కొట్టాలు గ్రామం, గోపవరం పంచాయతీ, ప్రొద్దుటూరు మండలం కడప జిల్లా pin-516360 ఆంధ్రప్రదేశ్. మార్చు కోవడం జరిగింది. కావున గమనించగలరు.

## ప్రాంగణ ఎంపికల్లో ఆదిత్య విద్యార్థులకు

మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 47మందికి ఉద్యోగాలు వచ్చినట్లు డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. కళాశాలలో నాల్గవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు మెయిన్‌టెక్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారన్నారు. హెచ్‌ఆర్ కేశవరెడ్డి విద్యార్థులకు ఇంటర్వ్యూలు చేసి ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.5లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్, టిపిఓసి మనోజ్‌కుమార్, ప్లేస్‌మెంటు కోఆర్డినేటర్ డీన్ లోకేష్, మునికుమార్, విభాగాదిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## రాహుల్ గాంధీపై కక్షసాధింపు చర్యలు

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎంపి రాహుల్‌గాంధీపై జరుగుతున్న అప్రజాస్వామిక పరిణామాల పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ఖండించారు. శనివారం బెంగుళూరు బస్టాండులోని ఇందిరమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన భారత్‌జోడోయాత్రతో పార్టీ బలోపేతం అవుతుందని ఇది జీర్ణించుకోలేని బిజెపి ప్రభుత్వం రాహుల్‌గాంధీపై విధించిన రెండేళ్ళ జైలుశిక్ష అనర్హత వేటు అన్నారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాదర్‌బాషా, మహబూబ్ ఫీర్, ఖాజాపీర్, పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో నేషనల్ సెరిబ్రల్ పాల్సీ సదస్సు

మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం నేషనల్ సెరిబ్రల్ పాల్సీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లీనాకుమారి, విజయకుమారిలు మాట్లాడుతూ 21 రకాల వికలత్వాలకు సంబంధించిన రోజులను మన సంస్థలో నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగానే సెరిబ్రల్ పాల్సీ అవగాహన రోజు జరిపామన్నారు. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలకు ఫిజియోథెరఫి, అక్కుపేషనల్ థెరపి పరికరాలు ఉపయో గించడంపై తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## పుంగనూరుకే పరిమితమైన అభివృద్ది

### టిడిపి పార్లమెంటరీ నేత అర్‌జె.వెంకటేష్

మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :



రాజంపేట పార్లమెంటరీ పరిధిలోని పుంగనూరు నియోజకవర్గానికే ఎంపి మిథున్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఇతర ప్రాంతాలను విస్మరిస్తున్నారని తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ విమర్శించారు. శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ కేంద్రమైన మదనపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్దిలో విస్మరించారన్నారు. కడప- బెంగుళూరు రైల్వేలైన్, హంద్రీ-నీవా సమ్మర్ స్టోరేజ్ ట్యాం కుల నిర్మాణం, టమోటా మార్కెట్‌లో కోల్డుస్టోరేజ్ ఏర్పాట్లు, జిల్లా కేంద్రం ఏర్పాటు విషయాల్లో మదనపల్లెను విస్మరించడం జరిగిందన్నారు. ఇకనైనా మదనపల్లె అభివృద్ది విషయంలో ఎంపి చొరవ చూపాలని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు చేసే విమర్శలకు జవాబు ఇవ్వాలన్నారు.

## 27న పంచాయతీ గదులు కాంప్లెక్స్ వేలం పాట

లక్కిరెడ్డిపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని బస్టాండు గేటు షాపింగ్ కాంప్లెక్స్ నాలుగు రూములు ఈనెల 27న పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాట దారులు గ్రామ పంచాయతీకి ఎలాంటి బాకీ ఉండకూడదని పాటలో పాల్గొనే వారు ముందుగా రూ.లక్ష ధరావత్ చెల్లించాలని బస్టాండు గేటుకు కాంప్లెక్స్ రూములకు రూ.20వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు. ఈ పాట ఒక్క సంవత్సరం పాటు పాటదారుల చేతిలో ఉంటుందన్నారు.

## కడప నగర ఐటీడీపీ కమిటీ నియామకం

కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త:



కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు ఆదేశాల మేరకు కడప నగర ఐటీడీపీ తెదేపా అధ్యక్షునిగా డా.జి.వరకుమార్, ఉపాధ్యక్షునిగా ఎల్లటూరు అజ్మతుల్లాను, జనరల్ సెక్రటరీగా మేకల దేవను నియమించడం జరిగింది. వీరిని నగర ఐటీడీపీ అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూచనల మేరకు కమిటీ సభ్యులుగా నియమించారు. మూటకట్ల వెంకటేశ్వర కార్యనిర్వాహక కార్యదర్శిగాను, కన్నెబోయిన వెంకటరమణను కోశాధికారిగా, షేక్ మొహమ్మద్ రియాజ్ కార్యదర్శిగాను, మజారి శ్రీనివాసులు, కుళాయిస్వామి, సిగమాల మురళీమోహన్‌లను గౌరవ సభ్యులుగా నియమించడం జరిగింది. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, మరియు అడ్వకేట్ లింగాల శివశంకర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, తెలుగు యువత అధ్యక్షుడు మేకల వెంకటేశు ఇన్‌ఛార్జిలు 47వ డివిజన్ ఇన్‌ఛార్జి జనా ర్ధన్‌రెడ్డి, 11వ డివిజన్ శివ, 5వ డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, కడప నగర కార్యనిర్వాహక కార్యదర్శి బసిరెడ్డి, రమణారెడ్డి, బి.వెంకటేష్, సంపత్, 3వ డివిజన్ శ్రీను పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం




ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 25, ప్రభాతవార్త

స్థానిక నెహ్రూరోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో శనివారం దొరసానిపల్లె గ్రామములో విద్యార్థిని, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కళాశాల ప్రెసిడెంటు సుదర్శన రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడ వృక్షాలతోనే ఆధారపడి వుందని, వృక్షాలను మనము రక్షిస్తే అవి మానవ మనుగడను రక్షిస్తాయని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ రామలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు నాగరాజ, యాసిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాణి తిరుమలదేవి డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త



రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో 25-03-2023 శనివారం మీనాపురం గ్రామంలో స్పెషల్ క్యాంప్ సంబంధించి ప్రారంభ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి,ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భాష్యం హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

మదనపల్లెక్రైం, మార్చి 25 ప్రభాతవార్త :



భాష్యం హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని రెడ్డిస్‌కాలనీలో ఉన్న భాష్యం స్కూల్‌లో జోనల్ ఇన్‌చార్జ్ ఎల్.లక్ష్మన్ రావు ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా డాక్టర్ అబ్దుల్‌కలాం ఆజాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవి జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయ భారతి హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు

### హాజరైన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు



మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్‌మీడికం హైస్కూల్ 31వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణంలో శనివారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణను నేర్పించడం జరుగుతోందన్నారు. పాఠశాలలో విద్యనభ్య సించి ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అదిరోహించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కరాటే , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో వివిధ పోటీల్లో ప్రతిభ కనపరచి పాఠశాల ప్రతిష్ఠను పెంచుతున్నారని కొనియాడారు. ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 30ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపా ధ్యాయులు, ప్రముఖులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు ఇంతటి పేరు ప్రఖ్యాతలు తేవడానికి విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన భోదన చేస్తుండడం ఉపాధ్యా యులకు అభినందనలు తెలిపారు.

## వైసిపి గెలుపునకు కృషిచేస్తాం

### డాక్టర్స్ జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి

మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :



వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం శాయ శక్తులా కృషి చేస్తామని అన్నమయ్య జిల్లా డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం విజయవాడలో పార్చ్యూన్‌గ్రాండ్ హోటల్‌లో వైఎస్‌ఆర్‌సిపి అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవి రెడ్డి భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో పర్యటించి సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను వైద్యులకు వివరించి పార్టీని పటిష్టపరుస్తామన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా విజయమే తథ్యం గా పని చేస్తానన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కురబలకోట, మార్చి 25 ప్రభాతవార్త :

గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుటకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు ప్రిన్సిపాల్ నిర్మల నేడొక ప్రకటనలో తెలిపారు. కురబలకోట మండలం చేనేతనగర్ నందు మహాత్మజ్యోతిబా పూలే సంక్షేమ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశప రీక్షలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. తమ పాఠశాలలో 40సీట్లు ఉన్నాయని, వార్షిక ఆదాయం లక్షలోపు కలిగతి, 9ఏళ్ళనుంచి 11ఏళ్ల వయస్సుగల విద్యార్థులు అర్హులని తెలిపారు. అర్హతకలిగిన విద్యార్థులు ఏప్రిల్ 4వతేది లోపు దరఖాస్తులు చేసుకొన్న వారికి పరీక్షలుజరిపి మెరిట్ ఆధారంగా ప్రవేశం ఉంటుందన్నారు. మరింత వివరాలకు 9346183057 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## మంత్రి రోజాను కలిసిన సాఫ్ట్ టెన్నీస్ క్రీడాకారులు

కడప కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త:



జిల్లాకు చెందిన సాఫ్ట్ టెన్నీస్ క్రీడాకారులను మంత్రి ఆర్.కె.రోజా అభినం దించారు. ఏపీ సచివాలయంలో కడప జిల్లా క్రీడాకారిని అభిగైల్‌ని, జిల్లా కార్యదర్శి డి.రేవంత్‌లు ఏపీ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మంత్రి ఆర్.కె.రోజాను కలిశారు. ఈనెల 19 నుంచి 23 వరకు జరిగిన 19వ జాతీయ స్థాయి సాఫ్ట్ టెన్నీస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఏపీ మహిళల జట్టు కాంస్య పతకం సాధిం చిన కడప జిల్లా క్రీడాకారిణి అభిగైల్‌ను, జిల్లా కార్యదర్శి డి.రేవంత్‌లను అభినం దించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ డా.వాణిమోహన్, రాష్ట్ర అసోసియేషన్ ఛైర్మన్ దారం నవీన్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తాం

### - మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి

బద్వేలు అర్బన్, మార్చి 25

ప్రభాతవార్త :



మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం సాధారణ మున్సిపల్ సమావేశాన్ని మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు ఇటీవల మున్సిపాలిటీలో చేపట్టిన సీసీ రోడ్ల బిల్లులను త్వరితగతిన వచ్చే విధంగా కృషి చేయాలని, వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపాలని పలు రకాల సమస్యలను మున్సిపల్ సమావేశం దృష్టికి తీసుకుపోయారు. ముఖ్యంగా పట్టణంలో కుక్కలు, పందులు అధికంగా స్వైర విహారం చేస్తున్నాయని, వాటిని బయటికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపాలిటీలో చేపట్టిన సీసీ రోడ్ల బిల్లులు ఎందుకు చేయరంటూ పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెన్నాళ్ల బిల్లులు చెల్లింపుపై జాప్యం చేస్తారంటూ ఇప్పటికే బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే బిల్లులు వచ్చేలా సంబంధిత అధికారులతో చర్చించి బిల్లులు సకాలంలో అందేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, కో ఆప్షన్ మెంబర్లు మహమ్మద్ హసాన్, రామచంద్రారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ముని కుమార్, డిఈలు, ఏఈలు, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులను ఎస్సీలుగా మార్చాలన్నది జాతీయ అంశం

### - తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు

కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త:



నగరంలోని టీడీపీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు రెహమాన్ కార్యాలయంలో శనివారం తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులను ఎస్సీలుగా మార్చాలనే అంశం జాతీయ స్థాయిలో కూడినదని పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్య పార్లమెంట్ తీర్మానం, సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు రాష్ట్రపతి ఆమోదం మొదలగు అంశాలతో దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా ముడిపడి ఉందని అలా కాకుండా అసెంబ్లీలో తీర్మానాలు చేసి పంపడం క్రైస్తవులను మోసగించడమే అవుతుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మీ పార్టీ 22 మంది పార్లమెంటు సభ్యులు 8 మంది రాజ్యసభ్యులతో పార్లమెంటు సమావేశాలలో ప్రధాన మంత్రి సమక్షంలో చర్చించి ఆమోదింపచేయాలని అన్నారు. కార్యక్రమంలో నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమాన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్‌లు పాల్గొన్నారు.

## అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోండి

కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త:



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, వారి కుటుంబ సభ్యుల పైన అసభ్యకర పదజాలంతో ప్రజా యాప్‌లో పోస్టులు పెట్టిన వ్యక్తిపైన చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ ఆధ్వ ర్యంలో సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజా యాప్ నందు చంద్రబాబుకు రంకు మొగుడు అన్న యూజర్ నేమ్‌తో వైసీపీ పేటీఎం బ్యాచ్‌కు సంబంధించిన వ్యక్తి వారం రోజులుగా టీడీపీ అగ్రనాయకత్వంపై అసభ్యకరమైన, ఆన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ ఉపయోగిస్తూ వారి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నాడని రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా హిందూ ముస్లిం ఐక్యత దెబ్బతీసే విధంగా మతాల మధ్య చిచ్చు రేపే విధంగా పోస్టులు పెట్టిన వ్యక్తిపై సరైన మానిటరింగ్ చేయని సదరు యాప్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైం విభాగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో 22వ డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, 44వ డివిజన్ ఇన్‌ఛార్జి పటం పఠాన్ ఖాజా, 46వ డివిజన్ ఇన్‌ఛార్జి భరత్‌కుమార్, అనిల్ పాల్గొన్నారు.

## ఆర్మీ ఉద్యోగుల పిల్లలకు విశ్వసాయి కళాశాల ఉచిత విద్య

### జవాన్ల బిడ్డలకు విశ్వసాయి కళాశాల చేయూత

బద్వేలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :



దేశ రక్షణలో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న సిపాయిలకు సేవలకు ప్రణమిల్లుతూ ఎనలేని సేవలందించే ఆ జవాన్లకు కొంతైనా సేవా సహకారం అందించాలనే సంకల్పంతో జై జవాన్ అనే నినాదంతో ఉచిత విద్యా బోధన ప్రవేశపెడుతున్నామని విశ్వసాయి కళాశాల ఛైర్మెన్ డా॥ ఎన్.సత్యనారాయణ, వైస్ ఛైర్మెన్ కృష్ణ మోహన్ సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవాన్ల బిడ్డలకు విశ్వసాయి కళాశాల అందిస్తున్న చేయూత సామాజిక బాధ్యతగా విశ్వసాయి ముందడుగు వేసి రాబోయే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తుందన్నారు. ఇంటర్మీడియేట్ విద్యతో పాటు మెడికల్, ఇంజనీరింగ్, ఐఐటి, ఎన్ఐటి వంటి పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ వేల మంది విద్యార్థుల కలలను నిజం చేసి వారి ఉన్నత చదువులకు తోడుగా విశ్వసాయి కళాశాల నిలుస్తుందన్నారు. సైనికుల కుటుంబాల పిల్లలకు కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యతో పాటు పోటీ పరీక్షలలో సహితం ఫీజు రాయితీ కల్పించి ఉచిత విద్యను అందిస్తామని, అలాగే సైన్యంలో పనిచేసి పదవీ విరమణ పొందిన వారి పిల్లలకు కూడా 50 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చి శిక్షణ ఇస్తామని వారు తెలియజేశారు. దేశ భద్రత కోసం పోరాడుతున్న జవాన్లకు చేయూత అందించడం ప్రతి భారతీయ పౌరుడికి ఉందని వారు ఉద్ఘాటించారు. ఈ ఉచిత విద్య పూర్తి వివరాల కొరకు నెల్లూరు, తిరుపతి నగరాలలోని తమ కళాశాలలో సంప్రదించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దువ్వూరు, మార్చి 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామం వద్ద గల 132 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్నందున ఆదివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ వీరారెడ్డి తెలిపారు. దువ్వూరు మండలంలోని అన్ని విద్యుత్తు సబ్‌స్టేషన్లకు గుడిపాడు వద్ద నుంచే విద్యుత్తు సరఫరా అవుతుందని అందువల్ల గుడిపాడు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్నందున మండలంలోని పుల్లారెడ్డిపేట, మదిరేపల్లె, రామాపురం, కానగూడూరు, జిల్లెల్ల విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

ఖాజీపేట మార్చి 25, ప్రభాతవార్త



ఖాజీపేట మండలంలోని ముత్తులూరుపాడు సెక్టారు, ఖాజీపేట సచివాలయం నందు ఉన్న పేరారెడ్డి కొట్టాలు గ్రామంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం ఐసిడిఎస్ సూపర్వైజర్ జె శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం గర్భవతులు బాలింతలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు కిశోర బాలికలల్లో పోషక లోపాన్ని అరికట్టడం. పోషకాహార శ్రేయస్సు కోసం మిల్లెట్స్‌ను ప్రచారం చేయడం రెండు స్వస్థ బాలకే బాలిక స్వర్థ వేడుక మూడు సాక్ష్యం అంగన్వాడీలు ఈ మూడు రకాల థీమ్స్ పోషణ పక్వాడ ప్రోగ్రాం జరపడానికి ప్రభుత్వం ఒక క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఏఎస్ సూపర్వై జర్ జే శ్రీదేవి ఏఎన్‌ఎం, శివ నాగమణి స్కూల్ టీచర్ ,సి విజయ ఏ డబ్ల్యు డబ్ల్యు యన్. శ్యామలాదేవి ,ఏ సుమలత.కే చెన్నకేశవమ్మ ,యం.రామ తులసి, సి సుబ్బమ్మ ఆశా కార్యకర్త డి.విజయ కుమారి ఎన్ సరోజ గర్భవతులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు

## ఎస్సీవర్గీకరణ జరిగే వరకూ పోరాటం ఆగదు

పెద్దమండ్యం మార్చి 25 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట తప్పిన బిజెపి ప్రభుత్వం మోడీపై తీవ్రాగ్రహం వ్యక్తం చేశారు. 2014 అధికారం రాక ముందు బిజెపి అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తా మని హామీఇచ్చి అధికారంచేపట్టి 9 సంవత్సరాలు అవుతున్నా వాటి మాటేలేదని మహాజన్ సోషలిస్ట్ పార్టీ తంబళ్ళపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ దుమ్ము చిన్నా అన్నారు. శనివారం మండలం లోని పెద్దమండ్యం అంబేద్కార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈనెల 31న కలెక్టరేట్ ముట్టడిని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఎస్సీలు పాదయాత్రగా పెద్ద మండ్యం నుండి బంద్రేవులో బస చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకూ మా పోరాటం ఆగదని మోడీ ప్రభుత్వంపై సవాలు విసిరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రావులమ్మ, జయమ్మ. రాజమ్మ, మల్లికార్జున, రామ్మోహనా, మారప్ప, రెడ్డెప్ప, వెంకటరమణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో మహజన రాష్ట్ర సమితి పోటీకి సిద్ధం

### - వ్యవస్థాపక అధ్యక్షులు వై.చంద్రశేఖర్

కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త:



ఏపీలో రాబోయే రాజకీయ ప్రభావానికి నాయకత్వ బాధ్యతలు తీసుకోవడం తో పాటు రాష్ట్రంలో కొన్ని నియోజక వర్గాల అసెంబ్లీ స్థానాలకు ఎంఆర్‌ఎస్ పార్టీ పోటీకి సిద్ధమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యామవరం చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా స్థానిక వైఎస్‌ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలకు మహాజన రాష్ట్ర సమితి పార్టీ తరుపున అభ్యర్థులను నియమించడం జరుగుతుందన్నారు. ఈ విధానంలో అన్ని నియోజక వర్గాల పరిధిలో భాగంగా ముందుగా కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు అన్నమయ్య జిల్లా నుంచి రైల్వేకోడూరుతో పాటు అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక నియమించడం జరుగుతుందన్నారు. రైల్వేకోడూరు నియోజక వర్గం నుంచి అభ్యర్థిగా తాళ్లపాక సుబ్రమణ్యం రాజంపేట నియోజకవర్గం నుంచి గంగాధర్ నియమించడం జరిగిందన్నారు. ఈ నియామకాలు రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాళ్లపాక సుబ్రమణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి గొందిపల్లి గంగాధర్, రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా మస్తానయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా హేమంత్‌కుమార్, జిల్లా కార్యదర్శిగా సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు నియమించడం జరిగిందన్నారు.

## ప్రకృతి విపత్తులపై శిక్షణ కార్యక్రమం

కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త:



ప్రతి విపత్తులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమాండర్ శివకుమార్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్రం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సేవా కార్యకర్తలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మన చుట్టూ ఉండే వస్తువులు వాటర్ బాటిళ్లు, ఎండు టెంకాయలతు, థర్మాకోల్, ఖాళీ ప్లాస్టిక్ వస్తువుల ద్వారా వరదలు సంభవించినప్పుడు వీటి ద్వారా రక్షణ పొందవచ్చని తెలిపారు. ఆపద సమయంలో ప్రథమ చికిత్స ఎలా చేయాలి, ఎలాంటి చికిత్సలు క్షతగాత్రులకు అందించవచ్చు అనే అంశాలపై డెమో ద్వారా శిక్షణ ఇచ్చారు. హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు సీపీఆర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేసేసే విధానం నేర్చుకోవాలని ఆయన సూచించారు. సీపీఆర్ చేసే విధానం గుండె జబ్బుల వారిని కాపాడవచ్చన్నారు. నెహ్రూ యువ కేంద్ర యువజన అధికారి మణికంఠ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు అందించే శిక్షణ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించుటకు స్వచ్ఛంద సంస్థలు విరివిగా సమాజ సేవలో భాగస్వామ్యం అవ్వాలన్నారు.

## మహిళలు, దళితులకు రక్షణ కరవు

### ఆర్ఎంఎస్, డీజీహెచ్‌పీఎస్ తస్లీం, వెంకటేష్ డిమాండ్

కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త:



అమాయకులైన మహిళలను ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు తస్లీం, వెంకటేష్‌లు అన్నారు. శనివారం ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాడు సీఎం రాష్ట్రంలో మహిళలకు ఏదైనా ఆపద సంభవిస్తే గన్ను కంటే వేగంగా మీ జగనన్న ఉంటాడని చెప్పిన మాటలు ఇప్పుడు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. జగనన్న పాలనలో మహిళలకు, దళితులకు పూర్తిగా రక్షణ లేకుం డాపోయిందని మహిళలపైన దళితులపైన రోజూ ఏదో ఒక ప్రాంతంలో అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని వీటిని నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని దీనిపైన ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోకపోతే మహిళలు దళితులు పెద్దఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కూరగాయల వేలంపాట టెండర్లు పూర్తి

**కూరగాయల మార్కెట్‌కు రూ.19.23 లక్షలు**

బద్వేలు, మార్చి 25 ప్రభాతవార్త



టెండర్లు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు.

బద్వేలు మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్, పొట్టేళ్ళ సంత, మాంసం మార్కెట్‌కు శనివారం నిర్వహించిన టెండర్లు పూర్తయ్యాయి. గుత్తేదారులు అధికారుల నిబంధనల ప్రకారం టెండర్లు వేసి హక్కులు పొందారు. కూరగాయల మార్కెట్‌కు గాను 19 లక్షలా 23 వేల రూపాయలకు దరిమిశెట్టి అశోక్ టెండరు వేసి పాట దక్కించుకోగా, పొట్టేళ్ళ సంతకు 1 లక్షా 64 వేల రూపాయలకు, చేపలు, మాంసం మార్కెట్‌కు 2 లక్షలా 47 వేల రూపాయలకు పాట పాడి గుత్తేదారులు హక్కు పొందారు. 2023-24 సంవత్సరానికి గాను జరిగిన ఈ టెండర్లలో గతేడాది కంటే ఈ సారి ఎక్కువ ఆదాయాన్ని మున్సిపాలిటీ సొంతం చేసుకుంది. జిఎస్టీతో కలుపుకొని ఎక్కువ టెండర్లు పాడడంతో మున్సిపల్ అధికారులు కూడా ఆమోదించారు. మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి ఆదేశాల ప్రకారం మేనేజర్ముని కుమార్ ఆధ్వర్యంలో ఈ టెండర్లు నిర్వహించగా గుత్తేదారులు హక్కులు పొందారు. నేటి నుండి కొత్త విధానాలతో 2024 మార్చి వరకు కూరగాయల మార్కెట్, పొట్టేళ్ళ సంత, చేపలు, మాంసం మార్కెట్‌కు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం వసూళ్లు చేసుకునే హక్కులను గుత్తేదారులకు కల్పించారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు గడువు పొడిగింపు

రామాపురం, మార్చి 25ప్రభాతవార్త:

మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు (బాలుర) విద్యార్థులు ఈనెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతూ అలగే మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పాఠశాల నందు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి కోర్సులు ఉంటాయన్నారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 31వ లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## పదో తరగతి పిల్లలకు పరీక్ష కిట్ పంపిణీ

చిట్వేలి, మార్చి 25 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా చిట్వేలి మానవతా శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 373 మంది విద్యార్థులకు దాతలు చిట్వేలి ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తిరుమల విశ్వనాథ్‌నాయుడు, శాంతిస్వరూప్ నిర్వాహకులు ఇండ్లూరు సునీల్ సహకారంతో విద్యాసామగ్రిని శనివారం చిట్వేలి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. మండలంలో 550 మార్కులు సాధించిన విద్యార్థులకు 5 వేల రూపాయలు బహుమతి ఉపాధ్యాయులు తిరుమల విశ్వనాథం, శ్రీసాయి జూనియర్ కళాశాల అధినేత నూకా శ్రీనివాసులరెడ్డి 550 మార్కులు దాటిన పేద విద్యార్థులకు కళాశాలలో ఉచిత చదువుల కొరకు సహకారం అందిస్తామని దాతలు తమ దాతృత్వ హృదయాన్ని చాటారు. కార్యక్రమాన్ని ఉద్ధేశించి అడ్వైజర్ బోర్డుమెంబర్‌లు నరసరామయ్య, ఉపాధ్యాయులు రంగారెడ్డి పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు మునిరావు, కార్యదర్శి సాయిరాం, ఉపాధ్యాయులు డేవిడ్ ప్రసాద్, ఎబిఎన్ ప్రసాద్, రాజశేఖర్, మానవతా సభ్యులు మణి పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్లను ఎస్టిలుగా గుర్తించే బిల్లు రాజ్యాంగ విరుద్ధం

రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త



బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి పి.రమేష్‌నాయుడు

రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రిస్టియన్లను ఎస్టిలుగా గుర్తించాలని అసెంబ్లిలో ప్రవేశపెట్టిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని బిజెపి రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ సర్కార్ అసెంబ్లిలో ప్రవేశపెట్టిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ఎస్‌సిలకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. ఇప్పటికే బిసి హోదా ఉన్న క్రిస్టియన్లకు తాజా బిల్లుతో ఎంతో ప్రయోజనం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ బిల్లు మత మార్పిడులకు ప్రోత్సాహంగా ఇచ్చే విధంగా ఉందని ధ్వజమెత్తారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమన్నారు. దళితులు వేరు, క్రిస్టియన్లు వేరు అని స్పష్టం చేశారు. దళిత క్రిస్టియన్లు అని ముద్దుపేరు పెట్టడం దళితులకు అన్యాయం చేయడమేనన్నారు. కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం జగన్ ఈ బిల్లును ప్రవేశపెట్టారని విమర్శించారు. అసెంబ్లిలో ప్రవేశపెట్టిన ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, జికె నాగరాజు, పి.పాపయ్య, ఎం.రవి, డాక్టర్ రేణుప్రసాద్, పి.సూర్యచంద్ర, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే సిఎం ఆశయం



ద్వాక్రా మహిళలకు ఆసరా నగదు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల, పంజం, ధ్వజారెడ్డి, సాయిలు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

మహిళలను ఆర్థికశక్తులుగా ఎదగన్విడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం వైఎస్ఆర్ 3వ దఫా ఆసరా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను ఆర్థిక శక్తివంతులుగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఆయన అన్నారు. కరోనా సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట కోసం కట్టుబడి మహిళలను ఆర్థికశక్తులుగా ఎదగనివ్వాలనే ఉద్ధేశ్యంతో వైఎస్ఆర్ ఆసరాను వారికి అందజేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ప్రతి మహిళ సంతోషకరంగా ఉండేవిధంగా వారికి ఆర్థిక స్వాలంబన ఏర్పాటు చేసి వారి కష్టాల నుంచి గడ్డన వేయడానికి ముఖ్యమంత్రి చేస్తున్న శ్రమ మరువరానిదని అన్నారు. అనంతరం నియోజకవర్గ మహిళల కోసం 10.56 కోట్లు మంజూరు చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఎంపిపి భవాని, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు గోపి, నాయిని హరిక్రిష్ణారెడ్డి, శివయ్య, యజ్ఞం చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, వినోద్, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ, రమణారెడ్డి, రాజారెడ్డితో పాటు మహిళా సంఘ నేతలు చంద్రావతి, కమలమ్మ, పొదుపు సంఘం మహిళలు, ఎసి వెంకటేశ్వర్లు, రవి, ప్రముఖులు పాల్గొన్నారు.

# వైభవంగా నూతన విగ్రహ ప్రతిష్ఠ కుంబాభిషేక మహోత్సవం

**విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి విహెచ్‌పి ఛైర్మెన్ పీఠాధిపతి శివమ్ స్వామి**



స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్న వేద పండితులు. పీఠాధిపతికి ఘన స్వాగతం పలికిన పలువురు భక్తులు, కాలనీవాసులు

బద్వేలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్ శ్రీకృష్ణ దేవరాయ నగర్ పరిధిలో శ్రీ మహా గణపతి నవగ్రహ సమేత వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి ధ్వజ సహిత శ్రీ కాశీ విశాలక్ష్మీ అన్నపూర్ణేశ్వరి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం పలువురు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజుల పాటు నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజు శనివారం గంగానయనము, గణపతి పూజ, పుణ్యావచనం, పంచగవ్య పాశనం, రక్షాబంధనం, మాతృక పూజ, రుత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, రక్షోజ్ఞం, కలశ స్థాపనం, నవగ్రహ వాస్తు సర్వతో భద్రాది మండల ఆరాధన ఆవాహనాలు, జప పారాయణం, అభిషేక అర్చనలతో పాటు పలు రకాల విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం మృత్యుంజయ గ్రహణం, అంకురారోపణ, అగ్ని ప్రతిష్ఠ, దీక్షా హోమం, జలాదివాసం, జప అర్చనలతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పట్టణ, పరిసర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని తిలకించారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్ విశ్వ హిందూ పరిషత్ ఛైర్మెన్ శైవ క్షేత్ర పీఠాధిపతి, హిందూ ధర్మ పరిరక్షణ దురందరుడు శివమ్ స్వామికి నాలుగు రోడ్ల కూడలిలో భారీ బాణసంచా కాల్చి వంకెల పోలిరెడ్డి, సత్యనారాయణ శర్మ, రామనబోయిన మురళి, దుద్దుకూరు సత్యనారాయణ, పామూరు వెంకటేశ్వర్లు, రామసుబ్బారెడ్డి, పెసల సుబ్రమణ్యంతో పాటు పలువురు కాలనీవాసులు స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న పలువురు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పొలంబడిపై శిక్షణా కార్యక్రమం : ఏడిఏ

బద్వేలు రూరల్, మార్చి 25 ప్రభాతవార్త :



బద్వేలు వ్యవసాయ డివిజన్‌లోని అన్ని మండలాలలో పొలంబడి శిక్షణా కార్యక్రమం ఏడిఏ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పొలంబడిపై వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి లేని కొన్ని సూత్రాలను, వరి పంట నాటేటపుడు కొనలను తుంచడం, తూర్పు, పడమర దిశలలో కాలి బాటలు తీసుకోవడం, పురుగు మందులకు బదులుగా కషాయాలను వాడడం మొదలైన వాటిపై రైతులకు అలవాటుగా మార్చాలని పలు సూచనలు అందజేశారు. అంతే కాకుండా ప్రభుత్వ పథకాలు రైతు భరోసా పిఎం కిసాన్ ఇ-కేవైసీ బ్యాంకులో ఆధార్ లింకు, ఎన్‌పిసిఐ మొదలైన కొన్ని సమస్యలను వాలంటీర్ల ద్వారా రైతులకు తెలియజేసి రైతుల సమస్యలను రైతు భరోసా కేంద్రాల వద్ద పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. అంతే కాకుండా రైతులకు అందవలసిన ప్రభుత్వ పథకాలను నేరుగా బ్యాంకు ఖాతాలలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ కాలనిలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త



ఎన్‌టిఆర్ కాలనిలో శ్రమదానం చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం దత్తత గ్రామమైన ఎన్‌టిఆర్ కాలనిలో శ్రమదానం చేశారు. ఎన్‌టిఆర్ కాలనిలోని ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ రాజమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని పేర్కొన్నారు. డిగ్రీ విద్యార్థులు తప్పనిసరిగా సిబిసిఎస్ విధానంలో కమ్యూనిటి సర్వీస ప్రాజెక్టు పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు అకడమిక్ విభాగంలో సర్టిఫికెట్లతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగ ప్రయత్నంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటనరసయ్య, శివరామిరెడ్డి, ప్రమీల, రాజేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన రంజాన్ ప్రార్థనలకు ఈద్గా ప్రాంగణంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

**బేపారి మహమ్మద్ ఖాన్**



రాయచోటి, మార్చి 25ప్రభాతవార్త:

రాయచోటి పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో వజూఖాన నిర్మాణ పనులను ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సొంత నిధులతో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిల సహాయంతో పనులు చివరి దశలో ఉన్నట్లు వైకాపా విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఈత్గా వర్కింగ్ ప్రెసిడెంట్ బేపారి మహమ్మద్ ఖాన్ తెలియజేశారు. గతంలో కూడా ఈద్గా ప్రహారి గోడ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి చొరవతో ఎంపి సొంత నిధులను సుమారు 2017-18లో 10 లక్షల రూపాయలు, 2022లో 18 లక్షలు కేటాయించడం జరిగింది. అదే విధంగా ఒక కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఎంపిలను ప్రార్థనలకు వచ్చే వారి సౌకర్యార్థం ఈద్‌గాహ్ కమిటీ కోరిక మెరకు వజూఖనను ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకెవెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఎంపి నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలను కేటాయించారన్నారు. ఈద్గా ప్రహారి నిర్మాణం పనులకు కలిపి 38 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ నిర్మాణం పనులు కూడా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ రంజాన్ మాసంలో ప్రార్థనలకు వచ్చే ముస్లిం మైనార్టీలకు అందుబాటులోకి తెచ్చేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం - కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అన్వర్

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 25ప్రభాతవార్త:



హత్య, అత్యాచారం లాంటి క్రిమినల్ నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు అవినీతి కేసుల్లో నిందితులు లాంటి ఎంతో మంది చట్ట సభల్లో, సభ్యులుగా ఉన్నారని నేరం రుజువు కానంత వరకు వారు నిందితులేని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ నింధితులు చట్ట సభల సమావేశాలకు హాజరవుతుండగా పరువు నష్టం కేసులో దోషిగా తేల్చి, రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం, ఇలాంటి చర్యలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే విషయం పూర్తిగా అర్థమవుతుందన్నారు. ప్రతిపక్షాలన్ని ఏకమై ఈ చర్యను తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. ఇది ప్రజాస్వామ్యంలో నిజంగా చీకటిరోజు అని ఆయన అభివర్ణించారు.

## ఏపిఎండీసీ ఎండీ గారూ మూడు చక్రాల బైకు ఇప్పించండి

ఓబులవారిపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:



ఏపిఎండీసీ ఎండీ గారూ మూడు చక్రాల మోటారు సైకిల్ ఇప్పించాలంటూ ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీకి చెందిన కొట్టం రామయ్య అభ్యర్థించారు. అన్ని విధాలా పరపతి, పలుకుబడి రాజకీయ అండదండలు ఉన్న వారికి మోటారు బైకులు ఇస్తున్నారని ఈ పేద వాడిని గుర్తించి మోటారు బైకు పంపిణీ చేయాలని కోరుతున్నామన్నారు. గతంలో కొంత మంది నాయకులు మోటారు సైకిల్ ఇప్పిస్తామని నెలల తరబడి హామీలు ఇచ్చారే తప్ప మోటారు సైకిల్ ఇప్పించలేదన్నారు. అలాగే ఇటీవల ఓ నాయకుడికి రేషన్ కార్డు, ఆధార్ కార్డును త్రీవీలర్ బైక్ కోసం వినతి పత్రం కూడా అందించానన్నారు. కావునా ఈ పేద వాడిని ఇప్పటికైనా గుర్తించి త్రీ వీలర్ మోటారు సైకిల్ పంపిణీ చేసి ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.

# విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి**

సిద్దవటం, మార్చి 25, ప్రభాతవార్త:



విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధనికులతో సమానంగా పేద విద్యార్థులు చదువుకునేందుకు అమ్మఒడిని ప్రవేశపెట్టారని జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మాధవరం-1 గ్రామంలోని హ్యాపీ కిడ్స్ హైస్కూల్లో కరస్పాండెంట్ కుడుముల అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం రాత్రి 16వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామమైన మాధవరంలో హ్యాపీ కిడ్స్ హైస్కూలును స్థాపించి ఉన్నత స్థాయి విద్యను అందిస్తున్న కరస్పాండెంట్‌ను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉన్నత పదవులు చేపట్టి చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంఈవో శంకరయ్య, మాధవరం-1 ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీరెడ్డి, బొగ్గిడివారిపల్లె ఎంపీటీసీ సబ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరం-1 సర్పంచ్ అవ్వారు జానకీరామయ్య, మాధవరం-1,2,3 వార్డుల సర్పంచ్ చేపూరి ఓబయ్య, పాఠశాల డైరెక్టర్ శివకుమారి, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, పారిశ్రామికవేత్త తాజుద్దీన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ పథకం పొందాలంటే ఈకేవైసీ మరియు ఆధార్ సీడింగ్ తప్పనిసరి

జమ్మలమడుగు, మార్చి 25, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం కింద 6332 మంది రైతులు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం పొందడానికి అర్హత కలిగి ఉన్న వారు ఉన్నారని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఇప్పటికి 5010 మంది 79% పథకం పొందడానికి ఈకేవైసీ పూర్తి చేయించుకున్నారని మిగిలిన వారు కూడా త్వరగా ఈకేవైసీ పూర్తి చేయించుకుంటే పథకం పొందడానికి అర్హులవుతారని పేర్కొన్నారు. కావునా మిగిలిన రైతులందరూ కూడా తమ బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ కార్డు సీడింగ్ చేయించుకోవాలని ఆయన తెలిపారు.

## వాతావరణంలో జరిగే మార్పులు, పరిరక్షణపై అవగాహనకే ఎర్త్ హావర్ డే

**ప్రధానోపాధ్యాయులు బి. రెడ్డెన్న**

గాలివీడు, మార్చి 25ప్రభాతవార్త:



వాతావరణంలో జరిగే మార్పులు, ఎనర్జీ (శక్తి)పరిరక్షణ గురించి అందరిలోనూ అవగాహన కల్పించేందుకు ఎర్త్ హావర్ డేను జరుపుకుంటున్నామని ప్రధానోపాధ్యాయులు బి. రెడ్డెన్న పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్టీసి ఆధ్వర్యంలో ఎర్త్ హావర్, గ్లోబల్ వార్మింగ్ గల సంబంధాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్త్ హావర్ అనేది వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్‌చే నిర్వహించబడే ప్రపంచ వ్యాప్త ఉద్యమమన్నారు. గ్రహం పట్ల నిబద్ధతకు చిహ్నంగా ప్రతి సంవత్సరం మార్చి చివరి శనివారం రాత్రి ఒక గంట పాటు విద్యుత్ కాంతులు అనేవి లేకుం డా దీపాలను ఆపివేసేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమ న్నారు. ఇలా చేయడం వల్కల ఒక గంట సమయం విద్యుత్ తయారికి వినియో గించే వనరులు అవుతాయన్నారు. తదా ్వరా సహజంగా లభించే ప్రకృతి వనరులు దర్వినియోగం కాకుండా మనం కాపాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అందించ గలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు

## చిన్న అచ్చన్న మృతిపై సమగ్ర విచారణ చేస్తాం

**- అన్నమయ్య జిల్లా డిఎస్పీ శ్రీధర్**

రామాపురం, మార్చి 25 ప్రభాతవార్త:



రామాపురం పోలీసుస్టేషన్‌లో విలేకరులతో మాట్లాడతున్న డిఎస్పీ శ్రీధర్

జిల్లా ఎస్పీ హర్షవర ్ధన్‌రాజు ఆదేశాల మేరకు శుక్రవారం అదృశ్యమైన పశు సంవర్ధకశాఖ డిప్యూటి డైరెక్టర్ చిన్న అచ్చన్న మృతిపై విచారణను సక్రమంగా చేపడతామని అన్నమయ్య జిల్లా డిఎస్పీ శ్రీధర్ అన్నారు. శనివారం స్థానిక రామాపురం పోలీసుస్టేషన్‌ను అన్నమయ్య జిల్లా డిఎస్పీ శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు ఘాట్ రోడ్డులోని కోనేటి బండల సమీపంలో శుక్రవారం చిన్న అచ్చన్న పశు సాంప్రదాయక శాఖ డిప్యూటి డైరెక్టర్ (58) అనే వ్యక్తి శవమై కనిపించినట్లు ఆ గ్రామం విఆర్వో కల్లూరు ఫాతిమాబి ఫిర్యాదు మేరకు తమ సిబ్బంది వెళ్లారని ఆయన అన్నారు. మృతికి సంబంధించిన అనవాలు మృతిని వద్ద ఉన్న ఆనవాలు మేరకు కుటుంబీకులకు సమాచారం అందించమన్నారు. సంఘటన స్థలానికి లక్కిరెడ్డిపల్లె సిఐ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ కొండారెడ్డి, సంఘటన స్థలాన్ని డాక్టర్‌ను పిలిపించి శవ పంచనామా జరిపించమన్నారు. అచ్చన్న మృత దేహాన్ని తన కుటుంబీకులకు శుక్రవారం రాత్రి పొద్దుపోయాక అందజేశామన్నారు. పశు సంవర్ధక శాఖలో డిప్యూటి డైరెక్టర్ చిన్న అచ్చన్న విధులు నిర్వహిస్తున్న సమయంలో సస్పెండ్‌కు గురైనట్లు సమాచారం ఉందన్నారు. ఆ నోటీసులు తీసుకున్న దానికి తను మనస్థాపానికి గురయ్యారని సమాచార ం ఉందనా ్నరు. కుటుంబీకులకు ఆ శాఖ అధికారులను సమగ్రంగా విచారిస్తే తనంతకు తానే చనిపోయాడా ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయంపై సమగ్ర విచారణ చేస్తామన్నారు.

## ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి చేతుల మీదుగా సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 25 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, యువనాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డిల చేతుల మీదుగా శనివారం సిఎం సహాయనిధి చెక్కులను బద్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన తొమ్మిదిది చెక్కులను (రూ.7,23,000) పంపిణీ చేశారు.

# ప్రజలను అలరించిన భీష్మ విజయం



చిన్నమండెం, మార్చి 25ప్రభాతవార్త:

మండలంలోని కేశాపురం గ్రామంరెడ్డివారిపల్లి క్రాస్ వద్ద మదనపల్లి, రాయచోటి ప్రధాన రహదారి పక్కన 23 నుండి జరుగుతున్న మహాభారత యజ్ఞం కార్యక్రమంలో భాగంగా శనివారం భీష్మ విజయం హరికథ ప్రజలను అలరించింది. ఈ సందర్భంగా భాగవాతరణిని శ్రావణి హరికథ ద్వారా ప్రజలకు వివరించారు. రాత్రి పాండవ జననం కార్యక్రమాన్ని నటకం ద్వారా కళాకారులు ప్రదర్శించారు. కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు. 9వ తేదీ వరకు భారత యజ్ఞం కొనసాగనున్నది.

## బీజేపీ కక్ష రాజకీయాలకు కాంగ్రెస్ భయపడదు



వేంపల్లెలో నిరసన దీక్ష చేపట్టిన తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

వేంపల్లె, మార్చి 25, ప్రభాతవార్త :

భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బీజేపీ రాజకీయ కక్ష సాధింపులు మితిమీరి పోతున్నాయని, రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు దీనికి పరాకాష్ట అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి నిప్పులు చెరిగారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుకు నిరసనగా శనివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు నల్లజెండాలతో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఒక చిన్న కారణంతో సూరత్ మేజిస్ట్రేట్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్లు శిక్ష విధించడం దురదృష్టకం అన్నారు. ఈ విధంగా శిక్ష వేసుకుంటూ పోతే రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అందరు జైళ్లలోనే ఉండాల్సి వస్తుందన్నారు. బీజేపీ ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ భయపడదన్నారు. నిరసన దీక్షలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్య శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓబయ్య, రామకృష్ణ, చెన్నకేశవ, ప్రొద్దుటూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జి పూలనజీర్, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, బద్రి రాఘవయ్య, జానకిరామ్, జయరామిరెడ్డి, విజయ్‌కుమార్‌బాబు, ఇస్మాయిల్, శివ, వెంకటేషు, రవి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో గోల్డ్‌మెడల్

వేంపల్లె, మార్చి 25, ప్రభాతవార్త :



తల్లిదండ్రులతో జయశ్రీ

వేంపల్లె మండలంలోని పాములూరు గ్రామానికి చెందిన కె.జయశ్రీ అనే విద్యార్థినికి మెడిసిన్‌లో గోల్డ్‌మెడల్ లభించింది. వేంపల్లె అమర్‌నాథ్‌రెడ్డి, గంగాదేవి దంపతుల కుమార్తె జయశ్రీ 2017లో మెడిసిన్‌లో చేరింది. శుక్రవారం జరిగిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో సర్టిఫికెట్‌తో పాటు గోల్డ్‌మెడల్ కూడా ఈమెకు ప్రదానం చేశారు. స్విమ్స్ డైరెక్టరు వెంగమాంబ ఏతుల మీదుగా ఈమె గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

## ఫ్రూట్ జామ్ తయారీపై గ్రామీణులకు అవగాహన



ఫ్రూట్ జామ్ తయారీ గురించి వివరిస్తున్న దృశ్యం

పులివెందుల, మార్చి 25, ప్రభాతవార్త :

ఫ్రూట్ జామ్ తయారీపై గ్రామీణులకు విద్యార్థులు అవగాహన కల్పించారు. పులివెందులలోని ఆహార విజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శనివారం లింగాల మండలంలోని అక్కులుగారిపల్లెలో మిక్స్‌డ్ ఫ్రూట్ జామ్, స్క్వాష్ తయారీ విధానం గురించి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు బొప్పాయి జామ్, పైనాపిల్ స్క్వాష్ తయారు చేసి గ్రామస్థులకు వివరించారు. ఇళ్లల్లో సులువుగా ఎలా తయారు చేసుకోవాలో మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ మాట్లాడుతూ గ్రామదత్తత కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి విజయభాస్కర్‌రెడ్డి, గ్రామ దత్తత కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు యశశ్విని ఎంపిక

పెద్దతిప్ప సముద్రం, మార్చి 25 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పిటీఎంలో గల ఆదర్శ పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్న బైరెడ్డి యశ్విని అనే విద్యార్థిని 2022- 23 విద్యా సంవత్సరంలో జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిచి ఎంపికైనట్లు శనివారం రోజున ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమారి తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విద్యార్థిని డి.యశస్విని తన సత్తా చాటినందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే కొరముట్ల

పుల్లంపేట, మార్చి 25 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కొరముట్ల వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి

పుల్లంపేట మండలంలో గత 2 రోజులుగా చోటు చేసుకొన్న పరిణామాలతో శనివారం సాయంత్రం రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులరెడ్డిని పరామర్శించి నేనున్నానంటూ అభయమిచ్చినట్లు సమాచారం. గత రెండు రోజులుగా చోటు చేసుకొన్న పరిణామాల్లో తెలుగుదేశం, వైసిపి మధ్య జరిగిన ఘర్షణల్లో కేసులు నమోదు కాగా అందులో సర్పంచ్ శ్రీనివాసులరెడ్డితో సహా కొందరిపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పురస్కరించుకొని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు కొల్లం గంగిరెడ్డిలు కలిసి సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి నివాసానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఆ ఘర్షణ సందర్భంగా జరిగిన పరిణామాలన్నింటిని సర ్పంచ్ శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యేకు వివరించినట్లు కూడా తెలుస్తోంది. దాంతోపాటు జరిగిన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల లేఖను ఎమ్మెల్యేకి సర ్పంచ్ శ్రీనివాసులరెడ్డి అందజేసినట్లు కూడా సమాచారం. అన్ని విన్న ఎమ్మెల్యే భయపడవద్దు న్యాయం చేస్తామని సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా మండలంలోని వైఎస్ఆర్‌సిపికి చెందిన పలువురు నాయకులు శ్రీనివాసులరెడ్డి నివాసానికి చేరుకొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారని కూడా సమాచారం.